నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 20 జూన్ 2023 TUESDAY , JUNE 20, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12

# రైతుబంధువు కేసీఆర్






- 11వ విడుత పంపిణీకి సీఎం నిర్ణయం
- వానాకాలం సీజన్‌కు పెట్టుబడి సాయం
- ఈ నెల 26 నుంచి రైతు ఖాతాల్లో జమ
- ఉమ్మడి జిల్లాలో 5.50 లక్షల మందికి లబ్ధి
- ముఖ్యమంత్రి ప్రకటనతో రైతుల్లో హర్షాతిరేకాలు

3

**పంటల** సాగుకు సన్నద్ధమవుతున్న రైతులకు సీఎం కేసీఆర్ శుభవార్త వినిపించారు. ఈ నెలలోనే వానకాలం పెట్టుబడి సాయం అందించనున్నట్లు ప్రకటించారు. 11వ విడుత రైతుబంధు పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నది. ఉమ్మడి జిల్లాలో 5.50 లక్షల మంది రైతులకు ప్రభుత్వ సాయం అందనున్నది. సీఎం ప్రకటనతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

– నిజామాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి చదువులు
- స్వరాష్ట్రంలో బలోపేతమైన విద్యారంగం
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురుకులాలు
- సర్కారు బడుల్లో సకల వసతులు
- స్మార్ట్, డిజిటల్ తరగతులు..
- ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్







# సర్కారు బడి.. సరికొత్త ఒరవడి

**స్వరాష్ట్రంలో** సర్కారు బడి సరికొత్తగా రూపుదిద్దుకున్నది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్నది. సమైక్య రాష్ట్రంలో ప్రాభవం కోల్పోయిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ తెలంగాణలో బలోపేతమైంది. కేసీఆర్ సర్కారు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ఫలితంగా పేదింటి బిడ్డలకు కార్పొరేట్ తరహా విద్యాబోధన అందుతున్నది. ఒకనాడు వెలవెలబోయిన ప్రభుత్వ పాఠశాలలు నేడు కళకళలాడుతున్నాయి. గురుకులాల స్థాపనతో ప్రైవేట్ విద్యాసంస్థలు కళ తప్పాయి. గురుకులాలు, ప్రభుత్వ బడుల్లో విరివిగా ప్రవేశాలు పెరిగాయి. సకల వసతులు, స్మార్ట్ క్లాసులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. దీంతో ప్రైవేట్‌ను కాదని ప్రభుత్వ విద్యాలయాలకే మొగ్గు చూపుతున్నారు. తొమ్మిదేండ్లలో విద్యారంగంలో సాధించిన విజయాలకు గుర్తుగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యాదినోత్సవం నిర్వహించనున్నారు.

– కామారెడ్డి/ఖలీల్‌వాడి, జూన్ 19

మధ్య పేజీల్లో

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014 - 2023

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

- అడ్డగోలుగా ఫీజుల వసూలు
- పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు

IV

# ఊరూరా హరితోత్సవం

- పండుగలా హరితహారం
- మొగులాన్‌పల్లి తండాలో మొక్కలు నాటిన స్పీకర్ పోచారం
- హరిత పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- ఉత్సాహంగా భాగస్వాములైన విద్యార్థులు, ప్రజలు

లోపలి పేజీల్లో..



బాన్సువాడ మండలం మొగులాన్‌పల్లి తండాలో మొక్కనాటుతున్న స్పీకర్ పోచారం